పశువుల మందకు డిమాండ్!

● గొర్రెలు, మేకలను పొలాల్లో నిలుపుకునేందుకు రైతుల ఆసక్తి

రేగొండ: రైతులు వానాకాలం పనులకు సన్నద్ధం అవుతున్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న పంట భూములను సారవంతం చేసే పనిలో నిమగ్నమయ్యారు. సేంద్రియ ఎరువులు చల్లడం, దుక్కులు దున్నడం వంటి పనులపై రైతులు దృష్టి సారించారు. పొలాల్లో గొర్రెలు, మేకలు పెట్టుకోవడం లేదా వాటి పేడను పొలాల్లోకి తరలిస్తున్నారు. పశువులు తక్కువ సంఖ్యలో ఉండటంతో వాటి పేడ లభించక డిమాండ్ పెరుగుతోంది. పశువుల సంఖ్య తగ్గిపోవడంతోనే ఈ పరిస్థితి ఎదురవుతుందని రైతులు అంటున్నారు. ఒకప్పుడు ప్రతి రైతుకు ఎడ్లు, పాడి గేదెలు ఉండేవి. వీటి పేడను పొలాల్లో చల్లుకునేవారు. పొలాల్లో వేసవిలో తాత్కలికంగా పశువుల పాకలను ఏర్పాటు చేసేవారు. భూమిలో పోషకాలు పెరగడంతో రసాయన ఎరువుల వాడకం తక్కువగా ఉండేది. తద్వారా పంట దిగుబడి అధికంగా వచ్చేది. కొన్నేళ్లుగా సాగు విస్తీర్ణం పెరిగిపోయి, బీడు భూములు తగ్గిపోయాయి. పదుల సంఖ్యలో ఉన్న పశువులను కాపాడుకోవడం గగనమైంది. దీంతో వాటి సంఖ్యను రైతులు తగ్గించుకుంటూ వచ్చారు.



జగ్గయ్యపేట గ్రామంలోని పొలంలో గొర్రెల మంద

పశువుల ఎరువుకు డిమాండ్

పొలాల్లో సేంద్రీయ ఎరువు సాంద్రత తగ్గిపోవటంతో పంట దిగుబడి తగ్గిపోయింది. ఈ క్రమంలో భూముల్లో సూక్ష్మపోషకాలు పెంపొందించుకోవడానికి రైతులు పాత పద్ధతులు అవలంభిస్తున్నారు. పొలాల్లో గొర్రెల, మేకల మందకు డిమాండ్ పెరిగిపోయింది. ఒక రాత్రికి రూ.మూడు వేల నుంచి రూ.నాలుగు వేలు తీసుకుంటున్నారు. పశువుల పేడ, వండ్రు మట్టి, పెంట కుప్పలను పొలాల్లోకి తరలించి కలియ దున్నడం వలన భూములకు ఎంతో ప్రయోజనం చేకురుతుందని, సేంద్రీయ ఎరువుల వినియోగంతో పోషకాలు పెరిగి మొక్కలు బలంగా ఎదగడం వల్ల తెగుళ్ల బెడద తగ్గుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు.

భూమికి ఎంతో మేలు



పశువుల పేడను భూమిలో ఎరువుగా చల్లడం వలన మొక్కలు బలంగా పెరుగుతాయి. గొర్రెలు, మేకల మందను భూమిలో నిలపడం వలన భూమిలో అదనంగా మొక్కకు కావాల్సిన పోషకాలు లభిస్తాయి. పురుగుల బెడద తక్కువగా ఉండటంతో పాటు అధిక దిగుబడి పొందడానికి అవకాశం ఉంటుంది.

- గాదె శివరావు, జగ్గయ్యపేట

పేడ దొరకడం లేదు



గతంలో రైతుల దగ్గర పదుల సంఖ్యలో పశువులు ఉండేవి. రానురాను వాటి పోషణ భారం అవటంతో తగ్గించుకుంటూ వచ్చారు. దీంతో పశువుల పేడ దొరకని పరిస్థితి. దీంతో పొలాల్లో గొర్రెలు, మేకల మందను పెట్టుకోవడం జరుగుతుంది. మందలో భూములకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది.

- వన్నాల శివాజీ, కొత్తపల్లిగోరి

విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలి

భూపాలపల్లి రూరల్: కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ.. ఈనెల 19న హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ ఆవరణలో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సుకు జిల్లా నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్(టిఎస్) రాష్ట్ర కార్యదర్శి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రేణుకుంట్ల కొమరయ్య మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు చెల్లించలేక బడుగు బలహీన వర్గాల వారి పిల్లలు ఉన్నత చదువులకు దూరమతున్నారన్నారు. పేద విద్యార్థుల ప్రయోజనం మేరకే ఈ సదస్సును నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఒంటిరు రవి, దేవుని స్వామి, పసుల కుమార్, మంద ప్రభాకర్ పారినంది సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రేనుకుంట్ల కొమురయ్య

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

కాళేశ్వరం: ఇసుక లారీ ఢీకొట్టడంతో మృతి చెందిన మధునయ్య కుటుంబాన్ని మంత్రి శ్రీధర్‌బాబు ఆదుకొని, బాధ్యత వహించాలని బీజేపీ నాయకుడు చల్లా నారాయణరెడ్డి అన్నారు. మహదేవపూర్ మండలం కాళేశ్వరం పరిధిలోని బీరాసాగర్ గ్రామానికి చెందిన జైన మధునయ్య ఇసుక లారీ ఢీకొట్టడంతో మృతి చెందగా, మృతదేహాన్ని మహదేవపూర్ ప్రభుత్వ ఆస్పత్రి వద్ద సోమవారం పరిశీలించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా విలేకర్లతో ఆయన మాట్లాడుతూ.. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం వెంటనే రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేయాలని డిమాండ్ చేశారు. ఇసుక క్వారీల నుంచి ఓవర్ లోడ్‌తో లారీలు వెళ్తున్న టీజీఎండీసీ పీఓ తారక్ నాథ్‌రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే అతడిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అన్నారు. ప్రతిరోజు వందల సంఖ్యలో ఎలాంటి పత్రాలు లేకుండా అధికారపార్టీకి చెందిన నాయకుల బంధువులు, మిత్రుల లారీలు తరలిపోతున్నాయన్నారు. ఆయన వెంట నాయకులు సిరిపురం శ్రీమన్నారాయణ, సాగర్ల రవీందర్, ఐలయ్య ఉన్నారు.



సంతాపం తెలుపుతున్న నారాయణరెడ్డి

క్లుప్తంగా

సమాచారం అందించాలి



కాళేశ్వరం: మహదేవపూర్ మండల కేంద్రంతో పాటు సూరారం, అంబటిపల్లి గ్రామాల్లో మావోయిస్టుల ఫొటోలు, పేర్లతో కూడిన ఫ్లెక్సీలను ఆయా గ్రామాల్లో ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం అంటించారు. గ్రామాల్లోని చౌరాస్తా, జనం తిరిగే చోట 'మావోయిస్టుల సమాచారం మాకు–బహుమతి మీకు' అనే ఫ్లెక్సీలను అంటించి వారిపై ఉన్న రివార్డులను తెలియజేశారు. మావోయిస్టుల సమాచారం తెలిస్తే తమకు సమాచారం అందించాలని తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

గోశాలకు పశువుల తరలింపు

మహాముత్తారం: మండలంలోని రెడ్డిపల్లి గ్రామం నుంచి ఒక వాహనంలో 28 పశువులను పరకాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలోని బోర్లగూడెం గ్రామం వద్ద ఎస్సై మహేందర్‌కుమార్ సోమవారం వాహనాన్ని పట్టుకొని పశువులను గోశాలకు తరలించారు. కొనుగోలు చేసి తరలిస్తున్న మహ్మద్ షఫిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రేపు జాబ్ మేళా

గోవిందరావుపేట: జిల్లా యువతి, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పస్రా ఎస్సై అచ్చ కమలాకర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే నిరుద్యోగ యువతీ యువకులు ఈ నెల 19న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ములుగు మండలంలోని ఇంచేర్ల గ్రామంలో ఉన్న ఎంఆర్ గార్డెన్‌లో 58 కంపెనీలు కలిసి నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 7వ తరగతి నుంచి డిగ్రీతో పాటు వృత్తి విద్య కోర్సులు చేసిన వారికి వారి అర్హతను బట్టి ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాల్లో చేర్చుకోవడం జరుగుతుందని తెలిపారు.

గాలివాన బీభత్సం



టేకుమట్ల: మండలంలోని వెలిశాలలో ఆదివారం సాయంత్రం కురిసిన గాలివాన బీభత్సం సృష్టించింది. భారీ వర్షానికి గ్రామానికి చెందిన బోయిని బక్కయ్య ఇంటిపై రేకులు ధ్వంసమయ్యాయి. పలు చోట్ల చెట్లు విరిగి రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మరి కొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. కాగా సోమవారం ఉదయం నుంచి గ్రామ పంచాయతీ సిబ్బంది, విద్యుత్ అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



వెంకటాపురం(ఎం): మండల కేంద్రంలో ఎస్ఆర్ఈజీఎస్ కింద రూ.20లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మిల్కూరి అయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా అయిలయ్య మాట్లాడుతూ.. మంత్రి సీతక్క నేతృత్వంలో జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందించడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, జంగిలి రవి, మామిడిశెట్టి స్వామి, కొంపెల్లి రాజిరెడ్డి, కొడారి చేరాలు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

నివాళి

గోవిందరావుపేట: మండల కేంద్రానికి చెదిన కాకినాడ ప్రసాద్ తల్లి పద్మావతి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సోమవారం వేర్వేరుగా హాజరైయ్యారు. పద్మావతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, జిల్లా నాయకులు సూరపనేని నాగేశ్వరరావు, జెట్టి సోమయ్య, నాగేందర్, అనిల్, చంద్రశేఖర్, సుదాకర్, సతీష్ రెడ్డి, వెంకటేష్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మంగపేట: మండలంలోని కమలాపురంలోని బాధిత కుటుంబాలను యువజన కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరి, మంతి సీతక్క తనయుడు సూర్య పరామర్శించారు. గ్రామానికి చెందిన కట్ల కొమరయ్య గత కొంత కాలంగా కేన్సర్‌తో బాధపడుతుండగా ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని రూ.2,000 నగదు, 50 కేజీల బియ్యం అందజేశారు. అనంతరం అదే గ్రామంలో ఇటీవల పాము కాటుతో మృతి చెందిన గందాల రాణి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే వడ్డెరకాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేముల సమ్మయ్య కాలువిరిగి ఇంటివద్ద వైద్యం పొందుతుండగా ఆయనను పరామర్శించారు. నాయకులు చింతా పున్నారావు, తూడి భగవాన్‌రెడ్డి, వేమా రవి, బట్టరెొట్టి గౌతమ్, తోట అశోక్ పాల్గొన్నారు.



నగదు, బియ్యం అందజేస్తున్న సూర్య

సబ్‌స్టేషన్‌లో విద్యుత్ ప్రజావాణి



వెంకటాపురం(కె): ఫిర్యాదు స్వీకరిస్తున్న ఏఈ



వెంకటాపురం(ఎం)లో..

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణంలో సోమవారం విద్యుత్ దారుల సమస్యలపై విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ శాఖ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరిచారు. తక్షణం పరిష్కరామయ్యే సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఏఈ సునీల్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

వెంకటాపురం(ఎం): మండల వ్యాప్తంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వెంకటాపురం ట్రాన్స్‌కో ఏఈఈ సురేష్ తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి వినియోగదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వారం రోజుల్లోగా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ సాంబరాజు, లైన్ ఇన్‌స్పెక్టర్లు ఉదయ్‌భాస్కర్, సమ్మిరెడ్డి, లైన్‌మెన్ వేణు, జేఎల్ఎం రాజు పాల్గొన్నారు.

సతీశ్ సెక్యూరిటీ ఏజెన్సీపై విచారణ జరపాలి

భూపాలపల్లి అర్బన్: సింగరేణి సంస్థలో తప్పుడు డాక్యుమెంట్ పెట్టి సింగరేణి సెక్యూరిటీ గార్డ్ నియమాకాల పేరుతో లక్షలాది రూపాయాలు వసూళ్లు చేసిన కటకం సతీష్‌పై చర్యలు తీసుకోని ఏజెన్సీపై విచారణ జరపాలని ఏఐటీయూసీ బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. ఏరియాలోని యూనియన్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూపాలపల్లి ఏరియాలో సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తున్న సతీష్ మున్సిపాలిటీ నుంచి అనుభవం ఉన్నట్లు తప్పుడు డాక్యుమెంట్స్ సంపాదించి భూపాలపల్లి, రామగుండం–2 ఏరియాల్లో సతీష్ సెక్యూరిటీ అండ్ సివిల్ సర్వీసెస్ పేరు మీద సింగరేణి అధికారుల సహకారంతో కాంట్రాక్ట్ సంపాదించినట్లు ఆరోపించారు. మున్సిపాలిటీలో ఉన్నటువంటి మోక్ష పూర్ణ అలైహి సెక్యూరిటీ ఏజెన్సీని సతీష్ సెక్యూరిటీ పేరు మీదగా గార్డులను నియమించినట్లు తెలిపారు. దీంతో రూ.11లక్షలు దండుకునే ప్రయత్నం చేయగా ఈ అవినీతి అక్రమాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అడ్డుకున్నట్లు తెలిపారు. ఏజెన్సీని రద్దు చేయాలని లేబర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై సింగరేణి సీబీఐ లేదా విజిలెన్స్ విచారణ చేయించి జీవీ, టీసీ రికార్డులను పరిశీలించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సింగరేణి సీఎండీ, విజిలెన్స్, సెక్యూరిటి అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

భూములకు పట్టాలు ఇప్పించండి

ములుగు: 60 సంవత్సరాలుగా సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇప్పించాలని ములుగు మండలం పత్తిపల్లి గ్రామ పంచాయతీ పరిధి కొడిశలకుంట గ్రామానికి చెందిన రైతులు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్కను కోరారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్వే నంబర్ 948, 949, 950లో బాలామన్–రాదామన్ పేరుపై ఉన్న పట్టా భూమిలో తాతల కాలం నుంచి చెట్లను తొలగించి సాగుకు ఆమోదయోగ్యంగా మార్చుకున్నామని అన్నారు. 2016వ వరకు రెవెన్యూ రికార్డుల ద్వారా పహణీలు తీసుకున్నామని, వాటి ఆధారంగా బ్యాంకు నుంచి వ్యవసాయ రుణాలు సైతం తీసుకున్నామని వివరించారు. వినతిపత్రం అందించిన వారిలో మూడ్ పరితచ సర్వన్, ధంజీ, రాజు, సునీల్, పృధ్వీ, వెంకట్రాం, పల్లవి, దస్రు, సీతారాం, దివ్య, శ్రీదేవి ఉన్నారు.



మంత్రి సీతక్కకు వినతిపత్రం అందిస్తున్న రైతులు

డెయిరీ ఫాం కేటాయించాలి

పత్తిపల్లి, కొడిశలకుంట గ్రామానికి చెందిన మహిళా స్వయం సంఘాల సభ్యులకు ఉపాధి కల్పించడానికి డెయిరీ ఫాం మంజూరు చేయాలని మంత్రి సీతక్కకు గ్రామస్తులు వినతిపత్రం అందించారు. దివ్య మహిళా సంఘం, లక్ష్మీ మహిళా సంఘం, కావ్య మహిళ సంఘం, సుభాష్ మహిళ సంఘం, నవ్యశ్రీ మహిళా సంఘాల్లో మొత్తం 50 మంది ఎస్టీ మహిళలు ఉన్నామని మంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి వినతిపత్రాన్ని డీఆర్‌డీఏకు సిఫారసు చేశారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్



మహదేవపూర్ ఈద్గావద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

టేకుమట్ల: మండలంలోని అన్ని మసీదుల్లో ముస్లింలు బక్రీద్‌ను పండుగను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరినొకరు అలాయ్ బలాయ్ తీసుకున్నారు. బక్రీద్ సందర్భంగా ముస్లింలకు ఎస్సై గోగికారి ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీద్ ఇమామ్ ఎండీ రఫీ, సదర్, సర్వర్, షేఖ్ ఘణీ, రంజాన్, రహీం, ఖాజామియా, నాసర్, మదార్‌సాబ్, అన్వర్‌పాషా, సాదిక్, షరీఫ్, అక్బల్, యాక్‌పాషా, పీర్‌మహ్మద్, అప్సర్, రబ్బాని, అంకూస్, తదితరులు పాల్గొన్నారు.

రేగొండ(కొత్తపల్లిగోరి): త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్‌ను రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లో నిర్వహించుకున్నారు. ఉదయం ఆయా ప్రాంతాల్లోని ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తోటి వారి పట్ల కరుణ, సహనం ప్రదర్శించాలనే సందేశాన్ని మత గురువులు ఈద్గాల వద్ద బోధించారు. అనంతరం ముస్లింలు పరస్పరం పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మొగుళ్లపల్లి: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ముస్లింలు సోమవారం బక్రీద్‌ను నిర్వహించుకున్నారు. ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఇంట్లో బంధు మిత్రులకు నోరు తిపి చేశారు. ఈ కార్యక్రమంలో రజాసాహేబ్, అబ్బు, మాజార్, తాజ్, కలీల్, యూసుఫ్‌పాషా, ఎండీ రఫీ, రహిం, సుకురు, గౌస్‌పాషా, మైనొద్దిన్, మొండిసాబ్, నబీ, ఎండీ రియాజ్, సుబాన్, శాదొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

మల్హర్: మల్హర్ మండలం తాడిచర్ల, కొయ్యూర్ గ్రామాలతో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం బక్రీద్‌ను నిర్వహించారు. ఈద్ దర్గ, మసీదుల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



కాటారంలో..

చిట్యాల: త్యాగానికి పత్రీక బక్రీద్ పండుగ అని మండల కో–ఆప్షన్ సభ్యుడు రాజ్‌మహ్మద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మజీద్ ఏ కౌసర్ ఆవరణంలోని ఈద్గాలో చిట్యాల, ఏలేటి రామయ్యపల్లి, నవాబుపేటతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకున్నారు. చిట్యాల మసీద్‌లోరాజ్‌మహ్మద్ మాట్లాడుతూ.. ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగను జరుపుకుంటారని అన్నారు. సాటివారిపై దయ, కరుణ చూపాలనేదే ఈ పండుగ ఉద్దేశ్యం అన్నారు.

కాటారం: మండలంలో ముస్లింలు సోమవారం బక్రీద్‌ను నిర్వహించారు. స్థానిక మజీద్, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. పండుగలు కులమతాల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని ఎంపీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్

కాళేశ్వరం: మహదేవపూర్, కాళేశ్వరం, అన్నారం గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో ముస్లింలు నిర్వహించారు. సోమవారం ఈద్గాల వద్ద ప్రత్యేక 'ఈద్ అల్ ఆదా' నమాజు ప్రార్థనలను ప్రత్యేకంగా చేశారు. మతపెద్దలు ఖురాన్‌లోని అల్లాహ్ సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం ఒకరికొకరు అలాయ్‌బలాయ్ తీసుకొని శుభాకాంక్షలు తెలుసుకున్నారు.



జంషెడ్‌బేగ్‌పేటలో..



మొగుళ్లపల్లిలో..



కొయ్యూరులో శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు



కాటారం: శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ, నాయకులు



చిట్యాల: ఈద్గాలో నమాజ్ చేస్తున్న ముస్లింలు



వెలిశాలలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్సై ప్రసాద్



టేకుమట్ల: రామకిష్టాపూర్(టి)లో..

మండల ప్రజల సహకారం మరువలేనిది

వెంకటాపురం(ఎం): మండల ప్రజల సహకారం మరువలేనిదని ఎస్సై చల్లా రాజు అన్నారు. మండలంలో దాదాపు తొమ్మిది నెలలు విధులు నిర్వహించి బదిలీ వెళ్తున్న ఆయన పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధుల సహకారంతో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు మండలంలో ప్రశాంతంగా ముగిసాయన్నారు. వృత్తిరీత్యా బదిలీలు సహజమని, ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందడం గొప్ప అనుభూతి అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై చల్లా రాజును కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మిల్కూరి అయిలయ్య, మండల నాయకులు జంగిలి రవి, చెన్నోజు శ్రీనివాస్, కూరెళ్ల రామాచారి, మామిడిశెట్టి స్వామి, చీకూర్తి రమేష్, భూస సాంబయ్య, జాకీర్, వెంకటేష్, కోటి శాలువాలతో సన్మానించారు.

గుడి నిర్మాణానికి విరాళం అందజేత

రేగొండ: మండలంలోని భాగిర్థిపేట, దుంపిల్లపల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన బోళ్ల రజినీరాము దంపతులు రూ.2,50,000 విరాళంగా అందజేశారు. తన తండ్రి బోళ్ల లోకెందర్ జ్ఞాపకార్థం విరాళాన్ని అందించినట్లు రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు రాములు, తిరుపతి, భిక్షపతి, శ్రీను, సంతోష్, రాజు, శంకరయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న రజనీరాము దంపతులు